

# చెడ్డనక్షత్రము

కంచి వాసుదేవరావు

పుష్య మాసపు వెన్నెల రాత్రి.

మంచూ వెన్నెలా జల్లులా కురుస్తున్నాయి.

ఉత్తర భారత దేశంలో కోల్డు వేవ్ ప్రభావం వలన చలి తీవ్ర రూపం దాల్చింది - బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో చలిగాడ్పులకు అనేకమంది మరణిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి - చీకటి

... ఏ ప్రాణి బయటకు అడుగు పెట్టడానికి భయపడేటంత ఎముకలు కొరికివేసే చలి.

మూడుఅంతస్థుల భవనపు ప్రాంగణంలో -ఆరుబయట- నాలుగు కర్రలు పాతి పైన ఒక జంబుకానా కప్పి- తయారుచేసిన ఒక తాత్కాలికపు గూడు క్రింద- డెబ్బ య్యేళ్ళ సార్థక జీవితం గడపిన ఒక జీవి ఇహలోక యాత్ర ముగింపడానికి సర్వ సన్నద్ధమవుతూ వున్నాడు-బంధు మిత్రులు చుట్టూ పరివేష్టించి వున్నారు-

ఆయన పేరు జానకిరామయ్య-

అది ఆయన సొంత యిల్లు కాదు- కాని అనేక సంవత్సరాలు, ఆ యింట్లోనే అద్దె కున్నారాయన. ఆ యింట్లోనే వాడు తన కూతుళ్ళ పెళ్ళిళ్లు చేశాడు-ఏనెలా అద్దెబకాయి పెట్టలేదు-సొంత ఇల్లుకన్నా ఎక్కువ మమ కారాన్ని ఆయన ఆ యింటిమీద పెంచు కున్నాడు. సొంతయిల్లు కట్టుకోవాలన్న ఆయన జీవితాశయం నెరవేరలేదు- ఆ ఆశ అంతరించేటప్పటికి- ఆ అద్దె యింటి మీద మరింత మమకారం పెరిగింది: ఆ యింట్లోనే తుది శ్వాస విడవాలని ఆయన కోరిక—

అందుకనే కేన్సర్ వచ్చి, యిక కుదరదు అన్న అభిప్రాయం బలంగా ఏర్పడ్డప్పుడు- పెద్ద కొడుకు చంద్రశేఖరం హైదరా బాద్‌లో తన యింట్లోనే వుండిపొమ్మని బ్రతిమలాడినా వినకుండా వచ్చేశాడు.

ఆయన పరిస్థితి విషమంగా వుందన్న కబురు అందుకున్న కొడుకులు, కూతుళ్ళు, వారి పిల్లలు అందరూ వచ్చేశారు. యింత మంది బంధుజనంతో ఆ యిల్లు సందడిగా వుంది-

ఆనాడు జానకిరామయ్య పరిస్థితి ఇంకా పాడయింది-డాక్టరు ఆసాయంత్రం నాలుగు గంటలకు వచ్చి చూసి పెదవి విరిచాడు- తెలివి వుంటోంది. అంతలోనే పోతోంది- అర్థరాత్రి వరకూ చూడమనీ, అవసరం వుంటే మర్నాడు ఉదయం వస్తాననీ చెప్పి వెళ్ళిపోయాడు.

డాక్టరు వెళ్ళిపోయిన కాస్సేపటికి శరీర భారంతో ఒగర్చుకుంటూ ఇంటి యజ మాని రంగనాథం వచ్చాడు-డబ్బుతోపాటు దర్పంకూడా వున్నవాడు.

జానకిరామయ్యగారి గుణగణాలను, ఆయన పెద్దమనిషి తరహాను కీర్తించిన తర్వాత చంద్రశేఖరాన్ని చాటుగా పిలిచి మనసులోని మాట బయటపెట్టాడు.

నక్షత్రం ఏమిటో, అనేక కాపురాలు అద్దెకుంటున్నాయి. అందువలన యింట్లో ప్రాణం పోవటం శ్రేయస్కరం కాదు- అందుకని సాధ్యమైనంత త్వరలో బయ టకు చేర్చమనీ, ఎవరి తాపత్రయం వాళ్ళది!

చంద్రశేఖరం విస్తుపోయాడు-ఇటువంటి "సూపర్‌స్టిషన్సు" అంటే అతనికి వళ్ళు మంట- ప్రొద్దుగుంకకముందే చలి పీడిం చుకు తినేస్తోంది- అంత చలిలో చావు బ్రతుకులమధ్య ఊగిసలాడుతున్న తండ్రిని ఆరుబయటకు తీసుకుపోయి చలిగాడ్పులకు ఎక్స్పోజ్ చేసి చంపివేయడం అమాను షమూ, దారుణమూ అనిపించింది.

ఆ మాటే ఇంటి యజమాని రంగనా థంతో అన్నాడు—కాని ఆయన వినిపిం చుకోలేదు- జానకిరామయ్య ప్రాణంకన్నా తన ఇల్లు ఆ ఇంట్లో కాపురాలు వుండేవారి శ్రేయస్సు తనకు ముఖ్యమని రంగనాథం నిశ్చితాభిప్రాయము.

ఇద్దరిమధ్యా సౌమ్యముగా ప్రారంభ మయిన సంభాషణ చివరకు వాగ్యుద్ధముగా తయారయింది. హక్కుల ప్రస్తావన వచ్చింది. ఈ యిల్లు నాదీ నా యిష్ట ప్రకారం జరిగి తీరవలసిందే అని రంగనాథం అంటే- నేను బయటకు తీసుకువెళ్ళను నువ్వు చేయగలిగింది చేసుకో అని చంద్ర శేఖరం అన్నాడు—పట్టుదలలు పెరిగాయి. రుసరుసలు పెరిగాయి.

ఈ ఘర్షణ జరిగిన కాస్సేపటికే జానకి

రామయ్యకు తెలివి వచ్చింది – తన పరిస్థితి తెలిసి వచ్చింది. పెద్దకొడుకు చంద్రశేఖరాన్ని పిలిచి నక్షత్రం ఏమిటి అని అడిగాడు. ధనిష్ఠ అని చెప్పాడు, చంద్రశేఖరం కేలండరు చూసి–

"బాబూ పిలుపు వచ్చేసింది– ఇప్పటికో మరి కాసేపటికో – ఇది మన సొంతయిల్లు కాదు – మనవల్ల ఎవరికీ బాధ కలుగ కూడదు – అనేక కాపురాలవాళ్ళు వున్నారు నక్షత్రము మంచిది కాకపోతే యిల్లు పాడు పెట్టాలి – అందుకని ఇంట్లో నా ప్రాణం పోకుండా చూడు" అన్నాడు.

చంద్రశేఖరానికి [illegible] వచ్చింది. ఇంటి యజమాని రంగనాథం వెలిబుచ్చిన అభిప్రాయాలనే – ఆ యింట్లో అద్దెకుంటున్న తన తండ్రి వెలిబుచ్చాడు– ఇక ఎవరికోసం తను పట్టుదలకు పోవాలి–

కొద్ది సేపటికి జానకిరామయ్యకు మళ్ళా తెలివివచ్చింది– సన్నటి సురగ ప్రారంభమయింది.

అరుబయట తాత్కాలికంగా ఏర్పాటు చేయబడ్డ ఆచ్ఛాదన క్రిందకు జానకిరామయ్య గారిని జేర్చారు–

నిముషాలు– కాలంగా గంటలుగా


# రూపాయల్లను మీరు సమీకరించండి
# అదృష్టంలో పాలుపంచుకోండి

## భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరీనుం
## అనిర్వచనీయమైన గ్రూప్ పర్చేజ్ పథకం

భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ వారు వంద, లేక వందలలో టిక్కెట్లు కొంటే 15% రిబేటు ఇస్తారు. టిక్కెట్లు మీరు, మీ మిత్రులు కలిసి ఉమ్మడిగా కొనుక్కుని, ఖర్చును సమంగా భరించవచ్చును. ఒక టికెట్‌గాని అంతకు మించిగాని గెలుపొందిన పక్షంలో బహుమతి మొత్తాన్ని మీలో మీరు పంచుకో వచ్చును.

**ఈ పథకం మీకు ఎలా లాభిస్తుందో గమనించండి :**

- మీరు బహుమతిని గెలుచుకొనే అవకాశం ఎన్ని టిక్కెట్లు మీరు కొంటే అన్నిసార్లు ఎక్కువ అవుతుంది.
- అధిక సంఖ్యలో టిక్కెట్లు కొనడంవలన ఇచ్చే రిబేటుతో టిక్కెట్ ఖరీదు ఒక రూపాయికంటే తక్కువపడుతుంది.
- టిక్కెట్ల సంఖ్య కంటే టిక్కెట్ల ఖరీదుకు మీకు డబ్బిచ్చే చందాదార్లు ఎక్కువగా వుంటే, టికెట్ ఖరీదు ఇంకా తక్కువ పడుతుంది.

రూపాయిలో కొంత భాగానికే మాత్రమే మీ అదృష్టాన్ని పరీక్షించుకునే ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని జారవిడుచు కుంటారా?

టిక్కెట్లను మీకు సమీపంలోవుండే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా బ్యాంక్, లేక సిండికేట్‌బ్యాంకుల ఏ బ్రాంచి నుండైనా పొందవచ్చును.

ఈ గ్రూప్ పర్చేజ్ పథకం క్రింద కొనే టిక్కెట్లపై ఏజంట్లకు దొరికే బోనసు మాత్రము ఉండదు.

**మొదటి డ్రా : 1974 అక్టోబరు 27**
**బహుమతుల మొత్తం : 16,30,000**
**బహుమతుల సంఖ్య : 18.534**
**బంపర్ బహుమతి : రు. 5.00,000**

నేడే మీ టికెట్ కొనండి
ఎంత ఎక్కువగా కొంటే అంత మంచిది

**బహుమతులు ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి.**

**భాగ్యలక్ష్మి**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ASP/APSL/743

మారుతున్నాయి- చలి తీవ్రరూపం దాలుస్తోంది- మన స్పృహలో లేని ఆ ప్రాణి సంగతేమో కాని చుట్టు పక్కల వున్నవారు ఎన్ని ఉలెన్ స్వెట్టర్లు వేసుకున్నా- శాలువలు కప్పుకున్నా చలిని తట్టుకోలేకపోతున్నారు.

ముసలాయన ప్రాణం పోతుందేమో- హాయిగా నిట్టూరుద్దాం అనుకుంటే అది జరగడం లేదు-

"తీరవలసిన కోరికలు యింకా ఏమున్నాయో" అన్నారు కొందరు.

"ఇంకా ఎవరినయినా చూడాలని వుందేమో" అన్నారు మరికొందరు.

తమకు తెలిసినంత వరకూ ఆయనకు తీరవలసిన కోరికలు లేవు. చూడవలసిన వాళ్ళు లేరు.

ఈ నిరీక్షణ దుస్సహంగా వుంది.

పది- పదకొండు- పన్నెండు గంటలు బరువుగా గడుస్తున్నాయి.

పోతుందని ఎదురు చూస్తున్న ప్రాణం ఎంతటికీ పోవడం లేదు.

రానురాను అందరి ముఖాలలో చిరాకూ, విసుగూ వ్యక్తమవుతున్నాయి.

శవ జాగరణ సంగతేమిటి. ఈ చలిలో ఈయన ప్రాణం ఎప్పుడు పోతుందా అని ఎదురు చూస్తూ జాగారం చేయడం చాలా అసహ్యంగా వుంది. చంద్రశేఖరానికి యీ మూఢ విశ్వాసాలపై, వాటిని నమ్ముకున్న రంగనాథం తండ్రిపై చాలా కోపం వచ్చింది.

తెల్లవారుతూ వుంది-

డాక్టరు వచ్చి రోగిని పరీక్షించాడు. ఆయన ముఖంలో ఒక విధమైన ఆశ్చర్యం ద్యోతకమయింది. కండిషన్ తాత్కాలికమే కావచ్చు. కొంత యింప్రూవ్ అయింది, ఇమీడియేటు డేంజరు తప్పింది.

ఆ మాట వినగానే జానకిరామయ్య గారిని తిరిగి లోపలికి జేర్చారు—

ఆయన మరణం కోసము ఎదురు చూస్తున్న వారికి ఆశాభంగం కలిగింది - సెలవులు పెట్టి అందరూ వచ్చారు. సెలవులు పూర్తి అవుతున్నాయి కాని- ఆయన పోవడం లేదు తెగించి వెళ్ళడానికి మనసు ఒప్పటంలేదు - సెలవు ఎక్స్‌టెండ్ చేస్తే ఎవరికి ఉండవలసిన ప్రాబ్లమ్స్ వారికి వున్నాయి—

గడచిన రాత్రి తప్పదు అనుకున్నారు- కాని ఆయనది ఎంత మొండి ప్రాణము - ఇంకా చావకుండా పడివున్న ఆయనమీద అందరికీ విసుగు కలిగింది-

ధనిష్ఠ గడచిపోయిందేమో! వర్జ్య నక్షత్రము దాటిపోయిందేమో!

ఒక గంట గడచింది.

ధనిష్ఠ దాటి పోలేదు—

ఉన్నట్టుండి ఆ భవనం నుంచి గొల్లుమన్న ఏడ్పులు వినిపించాయి. ఐతే ఆ ఏడ్పులు జానకిరామయ్యగారి వాటా నుంచి కాదు. రంగనాథం ఇంటిలోంచి- రాత్రి పది వరకు కులాసాగా వున్న స్థూలకాయుడు రంగనాథం- గుండె జబ్బుతో నిద్రలో పందిరిమంచం మీదనే పోయిన సంగతి ఆయనను నిద్ర లేపడానికి వెళ్ళేటంతవరకు ఎవరికీ తెలియదు. ★

